## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్సి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం, జనవరి 4, 2026 | పేజీలు: 11


### ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా

# సన్నద్ధం కావాలి

**– జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి ప్రతినిధి జనవరి 3. (ప్రజాజ్యోతి)** మున్సిపల్ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఒక్కో వార్డు వారీగా ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలని అన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా ముసాయిదా జాబితాను ప్రదర్శించాలని, అభ్యంతరాలను స్వీకరించి సకాలంలో వాటిని పరిష్కరించాలని, జనవరి 10వ తేదీన తుది ఓటరు జాబితా వెలువరించాలని

- మిగతా 2లో..



### టూరిజం అభివృద్ధి కోసం జాయింట్ సర్వే

# నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**కామారెడ్డి ప్రతినిధి జనవరి 3. (ప్రజాజ్యోతి)** జుక్కల్ మండలం కౌలాస్ గ్రామంలో ఉన్న చారిత్రక కౌలాస్ కోట ముందు గల ప్రభుత్వ భూమిలో టూరిజం అభివృద్ధి చేపట్టేందుకు అవసరమైన స్థల పరిశీలన కోసం రెవెన్యూ , అటవీ శాఖ అధికారులు

- మిగతా 2లో..

# జిల్లాలో ఏక కాలములో పాత నేరస్తుల/అనుమానితుల తనిఖీ

**– పాత నేరస్తులను తనిఖీలను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర**

కామారెడ్డి ప్రతినిధి జనవరి 3. (ప్రజాజ్యోతి) దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రామేశ్వర్‌పల్లి గ్రామం మరియు షాఫీపూర్ తండాలో గతంలో దొంగతనాలకు పాల్పడిన సస్పెక్ట్ షీటర్లను జిల్లా ఎస్పీ స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారిని పాపిలాన్ డివైస్ ద్వారా వారిని అక్కడే చెక్ చేయడం జరిగింది. గతంలో వారు చేసిన దొంగతనాల వివరాలు, ప్రస్తుతం వారు ఏ పని చేస్తున్నారో, ఎలా జీవనం సాగిస్తున్నారో మరియు సస్పెక్ట్ తల్లిదండ్రులతో జిల్లా ఎస్పీ

- మిగతా 2లో..



### కొండగట్టు పుణ్యక్షేత్రంలో ఏపీ ఉప ముఖ్యమంత్రి పర్యటనకు

# పటిష్ట బందోబస్తు

నిజామాబాద్ రూరల్: జనవరి, 3 (ప్రజా జ్యోతి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ శనివారం జగిత్యాల జిల్లాలోని ప్రసిద్ధ కొండగట్టు పుణ్యక్షేత్రాన్ని సందర్శించిన సందర్భంగా విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఈ పర్యటన నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్., స్వయంగా బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, శాంతి భద్రతలు దెబ్బతినకుండా

- మిగతా 2లో..



## ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా

# సన్నద్ధం కావాలి

సూచించారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి, సదుపాయాలను పరిశీలించాలని అన్నారు. అవసరమైన చోట కనీస సౌకర్యాలు కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్, ర్యాంపు వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు.ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటించాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని గుర్తించి, శిక్షణ తరగతుల నిర్వహణకు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా అప్రమత్తతతో ఎన్నికల విధులను నిర్వర్తించాలని అన్నారు.

ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.నోడల్ ఆఫీసర్లుగా నియమించబడ్డ అధికారులు తమతమ విధులను సక్రమంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లాలోని ఆర్డీవోలు, నాలుగు మున్సిపాలిటీల అధికారులతో సమీక్షిస్తూ ఇందిరమ్మ ఇండ్లు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ( అర్బన్), వీధి కుక్కల నియంత్రణ , శానిటేషన్, ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ , టాక్స్ కలెక్షన్ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించి పురోగతి పై ఆరా తీశారు.



ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ మధు మోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, సీఈఓ చందర్, ఎల్లారెడ్డి, కామారెడ్డి ఆర్డీవోలు పార్థ సింహ రెడ్డి, వీణ, కామారెడ్డి, బాన్స్వాడ, ఎల్లారెడ్డి, బిచ్కుంద మున్సిపల్ కమిషనర్లు టౌన్ ప్లానింగ్ అధికారులు, మేనేజర్లు,రెవెన్యూ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కొండగట్టు పుణ్యక్షేత్రంలో ఏపీ ఉప ముఖ్యమంత్రి పర్యటనకు

# పటిష్ట బందోబస్తు







ముందస్తు చర్యలు తీసుకున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. ఆలయ పరిసరాలు, రహదారులు, వాహనాల పార్కింగ్ ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను అమలు చేశారు.

ఈ భద్రతా ఏర్పాట్లలో జగిత్యాల ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, సిరిసిల్ల ఎస్పీ శ్రీ మహేష్ బి. గితె, కరీంనగర్ పోలీస్ కమిషనర్ శ్రీ గౌస్ ఆలం, మంచిర్యాల డీసీపీ శ్రీ ఏ. భాస్కర్, నిజామాబాద్ అదనపు డీసీపీ (అడ్మిన్) శ్రీ జి. బస్వా రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు భారీ సంఖ్యలో పోలీస్ సిబ్బంది విధుల్లో పాల్గొని బందోబస్తును విజయవంతంగా నిర్వహించారు.

పవన్ కళ్యాణ్ పర్యటన ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ముగిసిందని పోలీస్ అధికారులు తెలిపారు.

## జిల్లాలో ఏక కాలములో పాత నేరస్తుల/అనుమానితుల తనిఖీ



స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి పిల్లలపై షీట్లు ఎందుకు ఓపెన్ చేయాల్సి వచ్చిందో వివరించారు. భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి నేరాలకు పాల్పడకుండా తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. అదేవిధముగా ఇకపై సత్ప్రవర్తనతో, ఎలాంటి నేరాలు చేయకుండా ఉంటే షీట్ తొలగించే అవకాశం ఉంటుందని సస్పెక్ట్ కు మరియు వారి తల్లిదండ్రులకు జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది.

అదేవిధంగా షాప్దీపూర్ తండాలో అక్కడి యువకులతో మాట్లాడుతూ ఎవరు కూడా నెరప్రవృత్తి అలవర్చుకోకూడదని నేరలకు పాల్పడు వారిపై షీట్లు ఓపెన్ చేయబడతాయని హెచ్చరించారు. గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా దొంగతనాలు నివారించవచ్చని, అలాగే మొబైల్ ఫోన్లలో తెలియని ఏపీకే యాప్‌లు ఓపెన్ చేయకూడదని, సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్రామాలలో గతంలో జరిగిన నేరాల గురించి కూడా వివరాలు తెలుసుకున్నారు. తదుపరి దేవునిపల్లి పిఎస్ పరిధిలోని డ్రైవర్స్ కాలనీలోని సస్పెక్ట్‌ను, బతుకమ్మ కుంట ప్రాంతంలోని కామారెడ్డి పోలీస్ స్టేషన్ సస్పెక్ట్ లను తనిఖీ చేశారు.

జిల్లా వ్యాప్తంగా గతంలో దొంగతనాలకు పాల్పడిన 792 మందిపై షీట్లు ఓపెన్ చేయబడి ఉన్నాయని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు. ఈ షీటర్లపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. దీనిలో బాగముగానే శనివారం యస్ఐ,ఇన్స్పెక్టర్స్, డియస్పి మరియు అడిషనల్ ఎస్పీ స్తాయి అధికారులు స్వయముగా ఫీల్డ్ లెవెల్ చెకింగ్ ద్వారా పాత నేరస్తులను చెక్ చేయడం జరిగింది.ఇంకా జిల్లా వ్యాప్తంగా తనిఖీలుకొనసాగుతున్నాయి మరియు నేడు కూడా సస్పెక్టను అనుమానితులను తనిఖీ చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

యువత మంచిగా చదువుకొని, క్రమశిక్షణతో జీవిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా ఎస్పీ తెలిపారు. అలాగే పిల్లలు ఏమిచ్చేస్తున్నారు అని తెలుసుకోవలసిన భాద్యత తల్లి తండ్రులపై ఉన్నదని తెలిపినారు.

ఈ సస్పెక్ట్ తనిఖీ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## టూరిజం అభివృద్ధి కోసం జాయింట్ సర్వే

# నిర్వహించాలి

సంయుక్తంగా (జాయింట్ సర్వే) నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు.శనివారం తన ఛాంబర్ లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి సంబంధిత భూమి పరిస్థితులు, ప్రభుత్వ భూమి హద్దులు, అటవీ పరిధి అంశాలను సమగ్రంగా పరిశీలించి, టూరిజం అభివృద్ధికి అనువైన ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. జాయింట్ సర్వే నివేదికను త్వరితగతిన సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, అటవీ శాఖ అధికారి నిఖిత, ఫారెస్ట్ ,రెవెన్యూ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులు ప్రజలతో మమేకమై పారదర్శకంగా పాలనా అందించాలి

### -మండల ప్రత్యేక అధికారి సురేందర్





**నాగిరెడ్డిపేట్,జనవరి03(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల పరిధిలో గెలుపొందిన నూతన సర్పంచులు ప్రజలతో మమేకమై పారదర్శకంగా పాలనా అందించాలని మండల ప్రత్యేక అధికారి డిఎల్పీవో సురేందర్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని మండల ప్రత్యేక అధికారి సురేందర్,ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నూతన సర్పంచులకు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులకు మండలంలోని వివిధ శాఖల అధికారులతో,పంచాయితీ కార్యదర్శులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ నూతన సర్పంచులు గ్రామపంచాయితీపై అవగాహనా పెంచుకోని,ప్రజలతో మమేకమై పారదర్శకంగా పాలనా అందించాలన్నారు. పాలకవర్గ సభ్యులు గ్రామపంచాయితీలో ప్రతి నెలకోసారి సమావేశం నిర్వహించుకోవాలని,ఈ సమావేశంలో అభివృద్ధిపై తీర్మానం చేసుకోని పనులు చేపట్టాలన్నారు. అలాగే ప్రతి గ్రామంలో ప్రతి రెండు నెలలకోసారి గ్రామా సభలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ పథకాలు,అభివృద్ధి పనుల పురోగతి,లబ్ధిదారుల ఎంపికలో సర్పంచులదే కీలక బాధ్యతన్నారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు, వార్డు సభ్యులదే ప్రధాన పాత్ర అని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను సత్వరంగా కల్పిస్తూ పక్కా ప్రణాళికతో గ్రామీణాభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. ప్రజలు ఎంతో నమ్మకంతో సర్పంచులు, వార్డు సభ్యులుగా ఎన్నుకున్నారని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్,ఇంచార్జి ఎంపీఓ ప్రకాష్,ఆర్ఐ మహమ్మద్,ప్రభుత్వ వైద్యాధికారి సృజన్ కుమార్,వ్యవసాయ అధికారి సాయికిరణ్,ఇరిగేషన్ ఏఈ అక్షయ్,ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ రాజ్ కుమార్,పశు వైద్యాధికారి రవికుమార్,ఆయా గ్రామాల సర్పంచులు,పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# తలమడ్ల రైల్వే స్టేషన్‌కు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

### .ఉద్యోగులు, విద్యార్థులు, ప్రయాణికుల ఇబ్బందులు



**రాజంపేట జనవరి 03 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని తలమడ్ల రైల్వే స్టేషన్ ఉన్నప్పటికీ, అక్కడికి చేరుకునేందుకు సరిపడా ఆర్టీసీ బస్సు సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారస్తులు, దూరప్రాంతాలకు ప్రయాణించే సాధారణ ప్రజలు ప్రైవేట్ వాహనాలపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం హర్షణీయమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అయితే ఆ సౌకర్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలంటే గ్రామాలకు, ముఖ్యంగా రైల్వే స్టేషన్లకు సరైన బస్సు కనెక్టివిటీ అవసరమని వారు కోరుతున్నారు. తలమడ్ల రైల్వే స్టేషన్ ద్వారా హైదరాబాద్, కామారెడ్డి తదితర ప్రాంతాలకు నిత్యం పలువురు ఉద్యోగులు, విద్యార్థులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ, రాజంపేట మండల కేంద్రం నుంచి లేదా సమీప గ్రామాల నుంచి నేరుగా బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు ఆటోలు, ప్రైవేట్ వాహనాలపై అధికంగా ఖర్చు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఉమ్మడి మండలంగా ఉన్న సమయంలో తలమడ్ల ప్రాంతానికి ఆర్టీసీ బస్సుల రాకపోకలు కొంత మేర బాగుండేవని, ప్రస్తుతం రాజంపేట మండలం ఏర్పడిన తరువాత పరిస్థితి మరింత దిగజారిందని స్థానికులు చెబుతున్నారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో రైల్వే ప్రయాణ సమయాలకు ముందే స్టేషన్‌కు చేరడం కష్టంగా మారిందని పేర్కొన్నారు. రాజంపేట మండలంలోని తలమడ్లతో పాటు సమీప గ్రామాల ప్రజలు వెంటనే ఆర్టీసీ అధికారులు స్పందించి, రాజంపేట%-%తలమడ్ల రైల్వే స్టేషన్ రూట్‌లో ప్రత్యేక బస్సులు నడపాలని డిమాండ్ చేస్తున్నారు. బస్సు సౌకర్యం కల్పిస్తే ఉద్యోగులు, విద్యార్థులతో పాటు మహిళలు కూడా ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని సమర్థవంతంగా వినియోగించుకోగలరని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# పొలం బాటలో విద్యుత్ శాఖ

### - రైతు అవగాహన సదస్సు లో భాగంగా
### - నిత్యం రైతు శ్రేయస్సు తపించే ఏఇ బాలాజీ



భిక్కనూరు జనవరి 3 (ప్రజాజ్యోతి )

భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యుత్తు శాఖ వారు పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో రైతులు ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను, విద్యుత్తు పొదుపు కెపాసిటర్లు అమర్చడం వల్ల లాభాలను గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఇఇ/టి శ్రీనివాస్, ఏఈ బాలాజీ, లైన్ ఇన్స్పెక్టర్ శంకర్, లైన్మెన్ తిరుపతి గౌడ్, విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొనడం జరిగింది.

# ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద పేదలకు ఇళ్ల మంజూరు



**రాజంపేట జనవరి 03 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతున్నాయని మండల కిసాన్ సెల్ అధ్యక్షులు జూకంటి సుధాకర్ రెడ్డి అన్నారు. నిరుపేదలకై ప్రభుత్వం తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అర్హులైన వారికి ఇళ్ల మంజూరు జరుగుతుందని తెలిపారు. ఇంకా ఇల్లు లేని వారు తమ దృష్టికి తీసుకొస్తే, వారికి కూడా పథకం కింద ఇల్లు మంజూరు చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అంచెలంచెలుగా పూర్తిస్థాయిలో అమలు చేయడం జరిగిందని తెలిపారు. ఇది పేదల ప్రభుత్వం కావడంతో ఎప్పుడూ నిరుపేదల పక్షానే నిలుస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ%-%ఎస్టీ%-%మైనార్టీ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ ఆశీస్సులతో గ్రామాభివృద్ధికి మరింతగా తోడ్పడతామని ఈ సభ ముఖంగా తెలియజేశారు. శనివారం కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద దొబ్బల లావణ్యకు మంజూరైన ఇంటికి ముగ్గు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు బెస్త చంద్రం, ఎన్ఎస్ఐ మండల అధ్యక్షులు జమీల్, కిసాన్ సెల్ గ్రామ అధ్యక్షులు అందాల సురేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు దొబ్బల భీమయ్య, దుబ్బల ప్రవీణ్, దొబ్బల గంగారాం, కర్రల రవి, రమేష్, పోచయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా విద్యకు వెలుగురేఖ సావిత్రిబాయి పూలే

**గాంధారి, జనవరి 3 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా విద్యకు పునాదులు వేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహనీయురాలు శ్రీ సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని శనివారం ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మహిళల విద్య లేకపోతే సమాజ అభివృద్ధి సాధ్యం కాదని, మహిళా సాధికారతకు సావిత్రిబాయి పూలే ఆదర్శమని వక్తలు పేర్కొన్నారు. ఆమె చూపిన మార్గాన్ని అనుసరించి ప్రతి బాలిక విద్యాభ్యాసం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గాంధారి గ్రామ సర్పంచ్ మమ్మాయి రేణుక%-%సంజీవ్ యాదవ్, ఉప సర్పంచ్ భాస్కర్ గౌడ్, విడిసి చైర్మన్ ఆకుల రామస్వామి, మాజీ మండల కో%-%ఆప్షన్ సభ్యుడు ముస్తఫా పాల్గొన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నేరెళ్ల సంతోష్, ఉపాధ్యక్షుడు చీమల్‌వార్ శ్రీనివాస్‌తో పాటు సంఘం నాయకులు రాజు, రవి, రాజేష్, రాకేష్, నవీన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.



## సావిత్రి బాయి జన్మదినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





### – ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

**కామారెడ్డి ప్రతినిధి జనవరి 3. (ప్రజాజ్యోతి)**

కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సావిత్రి బాయి జన్మదినోత్సవం వేడుకులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జ్యోతి ప్రజ్వలన గావించి సావిత్రి బాయి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త సావిత్రి బాయి పూలే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. సావిత్రి బాయి పూలే మహిళా విద్యకు నాంది పలికిన మహెూన్నత వ్యక్తి అని, కుల వివక్ష, లింగ వివక్షలను ఎదుర్కొని బాలికల విద్య కోసం అహర్నిశలు శ్రమించారని పేర్కొన్నారు. మహిళలు చదువుకుంటే సమాజం ముందుకు సాగుతుందన్న దృఢ నమ్మకంతో ఆమె చేపట్టిన ఉద్యమం నేటి తరం మహిళలకు ఆదర్శమని తెలిపారు.

సావిత్రి బాయి పూలే విద్యా రంగంలో చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆమె బాటలో నడుస్తూ మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మహిళా ఉపాధ్యాయుల కృషి వల్లే విద్యా రంగం నిరంతరం అభివృద్ధి చెందుతోందని అన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాజు, జిల్లా అధికారులు, మహిళా ఉపాధ్యాయులు, విద్యా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాంతక చైనామంజా విక్రయానికి చెక్

### గాంధారిలో నిషేధిత మంజా స్వాధీనం.. కేసు నమోదు

**గాంధారి, జనవరి 3 (ప్రజాజ్యోతి)**

ప్రభుత్వ నిషేధాన్ని లెక్కచేయకుండా ప్రాణాంతక చైనామంజా దారం విక్రయిస్తున్న వ్యక్తిపై గాంధారి పోలీసులు కేసు నమోదు చేశారు. మండల కేంద్రంలో చికెన్ షాప్ నిర్వహిస్తున్న మహమ్మద్ అహ్మద్ నివాసంలో నిషేధిత చైనామంజా నిల్వలు ఉన్నాయనే సమాచారంతో ఎస్.ఐ ఆంజనేయులు సిబ్బందితో కలిసి శుక్రవారం సోదాలు చేపట్టారు. సోదాల సందర్భంగా ప్రభుత్వం నిషేధించిన చైనామంజా దారాలను పోలీసులు స్వాధీనపరచుకున్నారు. వాటిని అక్రమంగా నిల్వ ఉంచి విక్రయిస్తున్నట్లు గుర్తించడంతో మహమ్మద్ అహ్మద్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాణాంతకమైన చైనామంజా దారాన్ని విక్రయించినా, నిల్వ ఉంచినట్టైనా సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై పోలీస్ శాఖ ఉక్కుపాదం మోపుతుందని స్పష్టం చేశారు.



## పీఎం శ్రీ జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో బొల్లారంకు రెండవ బహుమతి

**నాగిరెడ్డిపేట్,జనవరి03(ప్రజాజ్యోతి):**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాధికారి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పీఎం శ్రీ పాఠశాలల జిల్లా స్థాయి ఖోఖో బాలికల విభాగంలో మండలంలోని బొల్లారం పాఠశాల జట్టుకు రెండవ బహుమతి సాధించినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సుకుమార్ గౌడ్ శనివారం తెలిపారు. అలాగే ఖోఖో పోటీల్లో సంధ్య,ప్రసన్నలక్ష్మి,జ్యోతి,సాత్విక,నవీన్,కిషన్,మహిపాల్,కబడ్డీ పోటీల్లో ఇద్దరు విద్యార్థులు అశ్విని,వెన్నెలలు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. వీరు త్వరలో హైదరాబాద్‌లో జరిగే పీఎం శ్రీ పాఠశాలల రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. పాఠశాల నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు బాలాజీతో పాటు ఉపాధ్యాయులు బృందం అభినందనలు తెలిపారు.



## మాజీ వైస్ ఎంపీపీకి పరామర్శ

**గాంధారి, జనవరి 3 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని నేరల్ తండాలో శనివారం గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ చందానాయక్ చేతులకు గాయాలైన విషయం తెలుసుకున్న పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయనను పరామర్శించారు. గాంధారి మాజీ జడ్పీటీసీ తానాజీ రావు, గాంధారి స్థానిక సర్పంచ్ మమ్మాయి రేణుక%-%సంజీవ్ యాదవ్, మండల కో%-%ఆప్షన్ సభ్యుడు ముస్తఫా, మాజీ సర్పంచ్ మురారి, మాజీ సొసైటీ చైర్మన్ కర్తర్ సింగ్ కలిసి చందానాయక్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. గాయాలపై వివరాలు అడిగి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ రాథోడ్ నెహ్రూ, మాజీ ఉపసర్పంచ్ బస్సి నర్సింగ్, జీవన్, మాలోత్ రమేష్‌తో పాటు ఇతరులు పాల్గొన్నరు.



## బీఆర్ఎస్ నర్సింలు సస్పెండ్

**రాజంపేట జనవరి 03 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల పరిధిలోని పెద్దాయిపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఈర్ల నర్సింలును పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బిక్కోజి బల్వంత్ రావు తెలిపారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. గత పంచాయతీ ఎన్నికల సమయంలో పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించి, క్రమశిక్షణ ఉల్లంఘనకు పాల్పడ్డారని నిర్ధారణ కావడంతో, పార్టీ అధిష్టానం ఆదేశాలు, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సూచనల మేరకు ఈర్ల నర్సింలును పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగిస్తూ సస్పెండ్ చేసినట్లు తెలిపారు. పార్టీ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. పార్టీ క్రమశిక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఈ సందర్భంగా బల్వంత్ రావు సూచించారు.

## విద్యుత్ భద్రతపై దృష్టి

### గాంధారిలో విద్యుత్ ఉద్యోగుల 'పొలంబాట' కార్యక్రమం



గాంధారి, జనవరి 3 (ప్రజాజ్యోతి)

గాంధారి మండల కేంద్రంలో విద్యుత్ సరఫరా భద్రతను మరింత పటిష్ఠం చేయాలనే లక్ష్యంతో విద్యుత్ శాఖ ఉద్యోగులు 'పొలంబాట' కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యుత్ డీఈ విజయసారథి ఆదేశాల మేరకు ఎస్ఎస్%-%421 ట్రాన్స్‌ఫార్మర్ పరిసర ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వంగిపోయిన విద్యుత్ పోల్స్‌ను సరిచేసి, అవసరమైన మరమ్మత్తులు నిర్వహించారు. ప్రమాదాల నివారణ దృష్ట్యా ముందస్తు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధారి ఏఈ లక్ష్మణ్ మాట్లాడుతూ, బోరు బావుల వద్ద తప్పనిసరిగా కెపాసిటర్లు అమర్చుకోవాలని సూచించారు. విద్యుత్ వినియోగదారులు స్వంత నిర్ణయాలతో ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద గానీ, బోరుబావుల వద్ద గానీ ఎలాంటి మరమ్మత్తులు చేయరాదని స్పష్టం చేశారు. ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందిని సంప్రదించి, వారి ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాంధారి మండలానికి చెందిన విద్యుత్ సిబ్బంది, స్థానిక విద్యుత్ వినియోగదారులు పాల్గొని సహకారం అందించారు.

## సిపిఎం పార్టీ వార్డ్ మెంబర్లకు సన్మానం

### – ఐద్వ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అరుణాజ్యోతి

**బిక్కనూరు జనవరి 3 (ప్రజా జ్యోతి)**

భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ తరఫున వార్డు మెంబర్గా గెలిచిన కొంగ ఎల్లవ్వ సత్యనారాయణ, లక్ష్మీదేవి పల్లి గ్రామం మాదాపూర్ కళావతి రాజయ్య లను ఐద్వ రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు మాట్లాడుతూ గ్రామంలోని వార్డు సమస్యల పైన, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్భయంగా మాట్లాడి ప్రజల తరఫున పనిచేయాలని ఆమె సూచించారు. మహిళా వార్డు మెంబర్లకు రాష్ట్ర కమిటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని, నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొత్త నరసింహులు, పాల్గొన్నారు.



# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**సదాశివనగర్ జనవరి 3 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం ఉత్తునూర్ ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సమాజంలో విద్య ప్రాముఖ్యతను, ముఖ్యంగా మహిళా విద్య కోసం చేసిన కృషిని వక్తలు కొనియాడారు. ఆయన బాటలో నడుచుకుంటూ సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.వేడుకలలో భాగంగా పాఠశాలలో సేవలందిస్తున్న మహిళా ఉపాధ్యాయులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. విద్యారంగంలో వారి సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సదాశివ నగర్ మండల జేఏసీ నాయకులు భూపల్లి శివరామకృష్ణ, సంగయ్య, ప్రశాంత్,



ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**సదాశివనగర్ జనవరి 3 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండల కేంద్రానికి చెందిన డాక్టర్ సురేష్ కు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావు ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీలకతీతంగా సేవ చేయడమే ఎమ్మెల్యే ఆశయమని అదే కాంగ్రెస్ పార్టీ నైజం అని తెలిపారు. గతంలో టిఆర్ఎస్ పార్టీ కేవలం పార్టీ అభ్యర్థులకు మాత్రమే చెక్కులు, ప్రభుత్వ పథకాలు గాని అందజేసేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రతి పౌరుడి కోసం అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు గాని ఇందిరమ్మ ఇల్లు గాని, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు గాని అందజేయడంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముందుంటారన్నారు. ప్రతిపక్ష పార్టీలు వాళ్ళ స్వలాభం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల పట్ల దుష్ప్రచారం చేయడం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ వైస్ ఎంపీపీ గాదరి శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ ప్రవీణ్, వడ్ల రాజేందర్, కటికె రమేష్, వంగిటి దశరథ్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు చిందం రాజయ్య, ఏఎంసీ డైరెక్టర్ ఆస సురేష్, వార్డ్ మెంబర్ శ్రీనివాసరెడ్డి, ఆస రాజు, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు



## తిమ్మాపూర్‌లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు..

### మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



**గాంధారి, జనవరి 3 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక విప్లవకారిణి శ్రీమతి సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా విద్యకు చేసిన సేవలకు గుర్తింపుగా గ్రామంలోని మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. స్త్రీ విద్యే సమాజ విముక్తికి మూలమని విశ్వసించి, సమాజంలోని మూఢాచారాలను ఎదుర్కొంటూ అణగారిన వర్గాలు, మహిళల చదువు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన క్రాంతిజ్యోతి సావిత్రిబాయి పూలే సేవలను వక్తలు కొనియాడారు.మహిళల విద్య ద్వారానే సామాజిక సమానత్వం సాధ్యమవుతుందని, ఆమె చూపిన మార్గాన్ని నేటి తరాలు అనుసరించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ బంగారు శంకర్, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



## వైద్య వృత్తి ఎంతో పవిత్రమైంది: ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



**బాన్సువాడ ఆర్సి, జనవరి 03 (ప్రజా జ్యోతి):**

వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని, వైద్యులు దేవునితో సమానమని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బాన్సువాడ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా సేవలందించిన డీసీహెచ్ఎస్ డాక్టర్ విజయలక్ష్మి పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రిలో పేద ప్రజలకు నిస్వార్థంగా సేవలందించి ఉద్యోగ విరమణ పొందడం నిజంగా అదృష్టమని పేర్కొన్నారు. వైద్యుల సేవలు సమాజానికి ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు పాల్గొని డాక్టర్ విజయలక్ష్మి సేవలను కొనియాడారు. అలాగే నాయకులు కృష్ణారెడ్డి, మోహన్ నాయక్, ఎజాజ్, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## వాసవి క్లబ్ వైస్ గవర్నర్ కు సన్మానం



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 3**

వాసవి క్లబ్ పెద్ద మల్లారెడ్డి వారి ఆధ్వర్యంలో శనివారం రోజున వాసవి క్లబ్ బీబీపేటకు చెందిన వైస్ గవర్నర్ బాశెట్టి నాగేశ్వర్ మరియు తాజా మాజీ అధ్యక్ష కోశాధికారులు మురికి శ్రీనివాస్, జుర్రిగల శ్రీనివాస్, తొడుపునూరి నాగభూషణం మరియు రెడ్డి శెట్టి నాగభూషణంలకు మర్యాదపూర్వకంగా సన్మానం చేయడం జరిగింది.

ఇట్టి సందర్భంగా పెద్ద మల్లారెడ్డి వాసవి క్లబ్ అధ్యక్షులు అల్లాడి సుదర్శన్ మాట్లాడుతూ వాసవి క్లబ్ పటిష్టతకు మరియు సేవా కార్యక్రమాలకు సభ్యులము అందరం పాటుపడాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో కార్యదర్శి మాశెట్టి శ్రీనివాస్ కోశాధికారి రెడిశెట్టి శ్రీనివాస్ మరియు సభ్యులు బాలాజీ, ఆంజనేయులు, వెంకట్ రాజు, కాశీనాథం,లింగం, బాలచంద్రం మరియు వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గం చే అధికారులకు సన్మానం

- **మండలంలోని అధికారులకు సన్మానం**
- **అభివృద్ధి లో భాగంగా అధికారులతో మమేకం**
- **ఐక్యతతో గ్రామాభివృద్ధిని సాధించే దిశగా**







**భిక్కనూరు జనవరి 3 (ప్రజాజ్యోతి)**

నూతన పాలకవర్గం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే భాగంగా మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోని అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని సమర్పించి,శాలువాతో సత్కరించడం జరిగింది. కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం కంచర్ల గ్రామానికి చెందిన నూతనంగా ఎన్నుకోబడ్డ పాలకవర్గం అనగా సర్పంచి అరుణ స్వామి యాదవ్, ఉప సర్పంచ్ ఆస రమేష్, వార్డు మెంబర్లు, గ్రామస్తులు మండలంలోని తహసిల్దార్ సునీత దేవి, డిప్యూటీ తహసిల్దార్ నాయబ్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి, ఆర్ఐ బాలయ్య, సీఐ సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు లను కలిసి పరిచయ కార్యక్రమంలో భాగంగా, సన్మానించడం జరిగింది



# నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్‌పై రైతులకు అవగాహన

**ఎల్లారెడ్డి, జనవరి-3(ప్రజా జ్యోతి)**
నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్‌పై శనివారం ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మారెడ్డి గ్రామ రైతులకు అవగాహన కల్పించారు.
గ్రామీణ రైతుల ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించడం, మట్టి ఆరోగ్యాన్ని పరిరక్షించడం, పర్యావరణ సమతుల్యతను కాపాడడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ పథకం పై రైతులకు వివరించారు. ఈ సమావేశంలో రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సహజ వనరుల ఆధారిత వ్యవసాయం చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. ముఖ్యంగా సహజ వ్యవసాయ విధానాలు, జీవామృతం మరియు ఘనజీవామృతం తయారీ విధానాలు, దేశీ ఆవుల ప్రాముఖ్యత, మట్టిలో సూక్ష్మజీవుల పాత్ర, పంట వ్యయాలు తగ్గించి లాభాలు పెంచుకునే మార్గాలు వంటి అంశాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఏఓ ఎల్లారెడ్డి అనిల్ కుమార్, సైంటిస్ట్ రేవంత్ నాథన్ ,ఏఈఓ రాజా గౌడ్, గ్రామ సర్పంచ్ అనసూయ గంగారెడ్డి,




తిమ్మారెడ్డి తాండ సర్పంచ్ కోలా రాములు నాయక్ , తిమ్మారెడ్డి ఉప సర్పంచ్ గంగమని శ్యామ్ రావు, కృషి సఖీలు, మాజీ సర్పంచులు కృష్ణారెడ్డి, వసంతం, మహమ్మద్ అలీ, మరియు గ్రామ రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు





**సదాశివనగర్ జనవరి 3 (ప్రజాజ్యోతి)**
సదాశివనగర్ మండలం పద్మాజివాడి గ్రామంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లోకోటి సుబ్బారావు మాట్లాడుతూ.. మహిళల విద్యకు సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమాజంలో విద్య ప్రాముఖ్యతను ముఖ్యంగా మహిళ విద్య కోసం చేసిన కృషిని కొనియాడారు. మహిళా విద్య లేకుండా సమాజ అభివృద్ధి సాధ్యం కాదని, నేటి తరానికి ఆమె ఆదర్శమని పేర్కొన్నారు. సమానత్వంతో కూడిన సమ, సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి వారి సేవలను ప్రశంసించారు. విద్యా రంగంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, వారి కృషికి సమాజం ఎప్పటికీ రుణపడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన

**నిజాంసాగర్, జనవరి 03 (ప్రజా జ్యోతి)**
జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా రోడ్డు భద్రతా మాసోత్సవాలు%-%2026లో భాగంగా నిజాంసాగర్ మండల కేంద్రంలోని జవహర్ నవోదయ విద్యాలయం, తెలంగాణ ఆదర్శ ఉన్నత పాఠశాలలో శనివారం విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా రవాణా అధికారి (%ఋూ%) జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ రాంబాబు ఆధ్వర్యంలో, ఇన్‌చార్జ్ ప్రభాకర్, తెలంగాణ ఆదర్శ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ కార్తీక సంధ్య అధ్యక్షతన జరిగిన ఈ అవగాహన సదస్సుకు రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని వక్తలు వివరించారు. సహాయక మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు (%ూవీఎ×%) కె. మధుకర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలను కాపాడే కీలక సమయం 'గోల్డెన్ అవర్' అని, ప్రమాదం జరిగిన తొలి గంటలో సరైన వైద్యం అందిస్తే ప్రాణ నష్టం తగ్గించవచ్చని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రథమ చికిత్సపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రమాద సమయంలో భయపడకుండా బాధితులకు సహాయం చేసే గుడ్ సమారిటన్‌లకు ప్రభుత్వం చట్టపరమైన రక్షణతో పాటు ప్రోత్సాహకాలు అందిస్తోందని వివరించారు.
%ూవీఎ×% ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత అనేది వ్యక్తిగత బాధ్యతగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు.



హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై అవగాహన కల్పించారు.
తల్లిదండ్రులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించే అలవాటు పిల్లల్లో చిన్నతనం నుంచే పెంపొందించాలని వక్తలు సూచించారు. అలాగే విద్యార్థులు తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో కూడా రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేయించాలని కోరారు. రోడ్డు భద్రత అనేది ఒక్క రోజు కార్యక్రమం కాకుండా నిత్యజీవితంలో భాగం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు రవాణా శాఖ అధికారులు స్పష్టమైన సమాధానాలు ఇచ్చారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి



**నాగిరెడ్డిపేట్,జనవరి03(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 13 గ్రామాలకు గాను 24 మంది లబ్ధిదారులకు రూ. 5లక్షల 79 వేల 500 రూపాయలు విలుల గల చెక్కులను ఎమ్మెల్యే ఆదేశానుసారం ఆయా గ్రామాల సర్పంచులు,గ్రామ అధ్యక్షుల సమక్షంలో లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి పంపిణి చేసినట్లు ఆయన తెలిపారు.

## మహిళా ఉపాధ్యాయులకు సన్మానం...



**నాగిరెడ్డిపేట్,జనవరి03(ప్రజాజ్యోతి):**
సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయురాలకు శనివారం గ్రామా సర్పంచ్ భూమా యాదాగౌడ్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి,వారిలో విద్యా ప్రమాణాలను పెంపొందించడమే సావిత్రిబాయికి మనం ఇచ్చే అసలైన నివాళి అని,దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పనిచేసి నేటి మహిళలకు ఆమె ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అక్కంపల్లి గ్రామ సర్పంచ్ గుండారం వెంకాగౌడ్,వార్డు సభ్యులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కోకో టోర్నమెంట్ జాతీయ స్థాయికి ఎంపిక

**రామారెడ్డి జనవరి 3 (ప్రజాజ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రం పోసానిపేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని సిహెచ్ నిహారిక ఇటీవల వికారాబాద్ జిల్లా తాండూర్ లో జరిగిన స్టేట్ లెవెల్ కోకో టోర్నమెంట్ లో ఉత్తమ ప్రతిభ కనబరచడం వలన సెలక్షన్ అధికారులు జాతీయ స్థాయి రాజస్థాన్ లో జరగబోయే జాతీయ టోర్నమెంట్ కు ఎంపికైనట్లు పోసాని పెట్ గ్రామ ప్రజలు,పాఠశాల సిబ్బంది, గ్రామపంచాయతీ పాలకవర్గం ఘనంగా సన్మానించడం జరిగింది.



# పుస్తకం పండుగ ముగిసింది విజ్ఞానం అందించింది





రెడ్డమైన అరవింద్

రామారెడ్డి జనవరి 03 (ప్రజా జ్యోతి)

పుస్తక పఠనం అనేది మనందరినీ ఒకే దగ్గర కలిపి, ఆలోచనతో మన ఇంటికి పంపింది.మన హైదరాబాద్ 38వ బుక్ ఫెయిర్ 2025 డిసెంబర్ 19 నుండి 29వరకు అన్ని రికార్డులను బద్దలు కొట్టింది. సోషల్ మీడియా పేరున సెల్ ఫోన్ లో కిక్కిరిసిపోయే యువత,పిల్లలు,పెద్దలు,వృద్ధులు,అలరించే రచయితలు,కవులు,గాయకులతో పుస్తక పండుగ ముగిసింది.పుస్తక పఠనం అలా మనందరినీ కలిపింది.లోకకవి అందెశ్రీ ప్రాంగణం అని నామకరణం చేసి 50 పుస్తకాలు ఆవిష్కరణకు ఈ బుక్ ఫెయిర్ వేదికై నిలిచింది.

ఆవిష్కరణ పండుగ..!

మన పండుగలన్నీ మత ఆచారాలకు మూఢనమ్మకాలు ఆచారాలు వాటి కోసమే.అలాగే రాజకీయాలు నిలయమైపోతున్న వేళ ఆవిష్కరణలు ఉత్సాహంగా సంబరాలు జరుపుకునే పండుగ కొత్త పండుగకి తెరలపింది.వివక్ష లేని,మతం లేని లౌకిక పండుగ ఇదే మన పుస్తకాల పండుగ.పుస్తక పఠనం అలవాటైతే మనిషికి, మనసుకి ప్రశాంతతను ఇప్పుడు కాకుండా గొప్ప మేధావిగా కూడా తీర్చిదిద్దుతుంది.పుస్తక ప్రదర్శన విభిన్న అభిప్రాయాలకు భావజాలకు వేదికగా నిలిచింది.

యువ రైటర్స్ కి ప్రేరణ బుక్ ఫెయిర్..!

ఈ బుక్ ఫెయిర్ కోసం ప్రత్యేకంగా ప్రచురణలు, ఆవిష్కరణలు కొన్ని సంవత్సరాలుగా ఒక వీక్షకుడిగా వచ్చిన వ్యక్తి ఈరోజు రైటర్ గా పరిచయం అయ్యాడు.ఈ మధ్యకాలంలో అయోధ్య చేరిన కృష్ణ,చీకటి అంచున చిగురు,ఏఐ టెక్నాలజీ మీద ఇనుములో హృదయం మొలిచిన మోహన్ తలారి రాసిన నా పేరు భగత్ సింగ్,రైలు బండి అనే బుక్స్ కూడా మన తెలుగు రైటర్స్ తీసుకురావడం చూసాం వారితో ప్రత్యేకంగా కూడా చాలామంది మాట్లాడినారు.100 పేజీలకు తగ్గకుండా పుస్తకాన్ని తీసుకువచ్చిన వారు ప్రతి ఒక్కరు వీరి కోసం ప్రత్యేకమైన స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేసినారు. ఈసారి యువతను ప్రత్యేకంగా ఈ బుక్ ఫెయిర్ ప్రోత్సహించినది.

సోషల్ మీడియాలో బుక్ కి ఆదరణ తగ్గలేదు.!

యువత అక్షరాల పండుగకు ఇస్తున్న గౌరవం భవిష్యత్ తరాలకు ఒక గొప్ప బాట వేస్తున్నారు. అనేకమంది సోషల్ మీడియా ద్వారా ఈ ఆదివారం మనం కలుద్దాం ఈ సాయంత్రం నేను బుక్ లో ఉంటాను వాళ్ళ ఫ్రెండ్స్ సంబంధించిన వాట్సాప్ గ్రూపులో కాలేజీ గ్రూపుల్లో చర్చలు పెట్టి కుటుంబ సమేతంగా వచ్చినారు.సోషల్ మీడియా పోస్టు చేస్తూ ఈసారి మేము ఈ బుక్ ఫెయిర్ లో అందెశ్రీ ప్రాంగణంలో అంటూ పోస్ట్ చేయడంతో కొంతమందికి ఉత్సాహాన్ని కూడా ఇచ్చినది.యూట్యూబ్ ఛానల్ వాళ్ళు కూడా తమ వీక్షకులకు సంబంధించిన పుస్తకాలు కూడా వారు వివరించి చెప్పినారు.తమ ఛానల్ ద్వారా అంటే ఏఐ టెక్నాలజీ అభివృద్ధి అయిన తర్వాత కూడా అచ్చు యంత్రానికి ప్రాణం పోసింది.

మహిళా రైటర్స్ ను ప్రోత్సహించిన..!

కొన్ని బుక్ ఫెయిర్స్ ని మనం గమనిస్తే మహిళా రైటర్స్ కూడా పెరుగుతున్నారు.ఈ బుక్ ఫెయిర్ లో 12 మంది యువరైటర్స్ ఉంటే దానిలో ఆరుగురు మహిళ రైటర్స్ ఉండడం గొప్ప విషయం.ఆడది అంటే అబల కాదు సబల అని నిరూపించారు. అలాగే నేటి కాలంలో షాపింగ్ మాల్ చుట్టూ బంగారం బండ్ల చుట్టూ తిరుగుతున్న మహిళలు అని అంటారు ఈ సందర్భంలో మహిళలకు ప్రత్యేకమైన స్థాయిని సంపాదించినారు.పుస్తకం అమ్మ నేల పకృతి నిరంతరం ఒక కొత్త విషయం నేర్పుతుంది.మహిళా చేతనం చేయడం అంటే గ్రామీణ ప్రాంతంలో ఉన్న మహిళలని యువతని విజ్ఞానం వైపు మలచడం కోసం ఈ యువ రైటర్స్ ప్రోత్సహం కూడా ఉపయోగపడుతుంది.



ఒక మిలియన్ మార్చ్ లాగా ఈ బుక్ ఫెయిర్..!

పుస్తక ప్రదర్శననే కాదు సామాజిక చైతన్య కేంద్రం ఈసారి ప్రత్యేకమైన పబ్లిషర్స్ ఎక్కువ మంది స్టాల్స్ పెట్టుకోవడం యువకులు అధికంగా రావడం చరిత్రలో ఏనాడు లేనంత ఈ బుక్ పండుగ కోసం కౌంటర్ వద్ద అర కిలోమీటర్ దూరం వరకు బారులు తీరినారు ఒక రోజు 1,50,000 మంది వచ్చినారు విశాలంగా ప్రతి చోట లోపల కూడలి గురించే ముచ్చట్లు, సాహిత్యకారులు సంభాషణ కోసం రెండు వేదికలు ఏర్పాటు షెడ్యూల్ ప్రకారం బాలోత్సవం సాంస్కృతి కార్యక్రమాలు సందేశాలు చర్చలు పుస్తక ఆవిష్కరణలు సుమారు 280 పైగా కౌలు కళాకారులు వేదికపై మాట్లాడారు ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈసారి పోలీస్ కంట్రోల్ విభాగాన్ని కూడా ఏర్పాటు చేశారు మరుగుదొడ్లు కూడా ఏర్పాటు చేయడం జరిగింది రెండు వైపుల, ఈ బుక్ ఫెయిర్ కి ప్రముఖులు డిజిపి శివధర్ రెడ్డి, హైడ్రా కమిషన్ రంగనాథ్ సినీ ప్రముఖులు ఇలా చాలా మంది రాజకీయ నాయకులు కూడా వచ్చినారు, పుస్తకాలే కాకుండా రుచులు వంటలు వివిధ రకాల స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేశారు చరిత్రలో మరిచిపోని రోజులు పుస్తకం కోసం లైన్ నిలబడి చరిత్ర ఇది

పల్లెకు పుస్తకం పంపిణీ చేసిన పుస్తకాలు..!

చరిత్రలో నిలిచిపోయాయి పల్లెల్లో అక్షరాన్ని బతికిద్దాం అచ్చు వేసిన పుస్తకాలను మరొక్కసారి జ్ఞాపకం చేద్దామంటూ బుక్ డొనేట్ బాక్స్ పెట్టి వేలాది పుస్తకాలు సేకరించింది ఈసారి అనుకున్న దానికన్నా ఎక్కువ పుస్తకాలు రావడంతో ప్రత్యేకమైన రూమ్ను ఏర్పాటు చేశారు ఇది కదా పల్లెలకు పట్టణానికి ఉన్న స్నేహాన్ని నేర్పుతుంది

పబ్లిషర్స్ కు జీవం పోసింది బుక్ ఫెయిర్..!

ఈసారి విశాలమైన స్టాల్స్ తో ప్రత్యేకంగా కూర్చోవడానికి ఎక్కువ స్థలానికి కేటాయిస్తూ డ్రా పద్ధతి ద్వారా చిన్న బుక్స్టాల్ పెద్ద బుక్ స్టాల్ తేడా లేకుండా అందరికీ సమన్వయం చేస్తూ బుక్ నిర్వహణ కమిటీ చాలా శ్రమించింది అందరికీ అన్ని వసతుల్ని కల్పించారు, బుక్ హౌస్ వాళ్ళు సంవత్సరం పొడవుతున్న అన్ని పుస్తకాలు ఈ 11 రోజులపాటు అమ్మినారు అన్ని పబ్లిషర్స్ ని ఆదరించినారు పాఠకులు

అక్షరానికి ఆదరించిన ఈ హైదరాబాద్...!

ఈ బుక్ ఫెయిర్ గ్రామీణ ప్రాంత ప్రభుత్వ చదువుకునే విద్యార్థులకు అలాగే పట్టణాల్లో చదువుకుని విద్యార్థులని కదిలించేందుకు వినూత్నంగా పుస్తకంతో నడక ప్రతి సంవత్సరం నిర్వహించడంతో ప్రజల్లో ఆలోచించే శక్తిని పెంచి పుస్తకం వైపు మార్చడం కోసం ప్రయత్నం చేసినారు అదిలాబాద్ నుండి హైదరాబాద్ కు రావడానికి కొత్తగూడెం నుంచి ఇంద్ర పార్క్ రావడానికి ఈసారి సమయాన్ని కూడా మార్చినారు పుస్తకం పల్లెని చుట్టాలి పట్టణంలో యువతను మేల్కొల్పాలి అనే ఉద్దేశంతో ఈ బుక్ ఫెయిర్ ఇప్పటికే విజయవాడ బుక్ ఫెయిర్ కూడా 2026 జనవరి 2 నుండి జనవరి 12 వరకు మధ్యాహ్నం రెండు గంటల నుంచి 9 గంటల వరకు నిర్వహిస్తున్నారు, అలాగే నేషనల్ లెవెల్ బుక్ ఫెయిర్ ( న్యూఢిల్లీ వరల్డ్ బుక్ ఫెయిర్ ) ఇది అంతర్జాతీయ స్థాయి బుక్ ఫెయిర్ ఇది

నేషనల్ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం 2026 జనవరి 10 నుంచి జనవరి 18 వరకు ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ బుక్ ఫెయిర్ నడుస్తుంది సాహిత్యానికి చరిత్రకి టెక్నాలజీకి నవలలకు పుస్తకం భారం కాకుండా బాధ్యత చూపింది ఈ బుక్ ఫెయిర్ సమూహం విజ్ఞానవంతులు తీర్చిదిద్దడం కోసమే ఈ ఫెయిర్ ఉద్దేశం.

## లబ్ధిదారులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



**సదాశివనగర్ జనవరి3 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం వజ్జపల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఉత్తునూర్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాబృందం ఆధ్వర్యంలో కళాకారులు ఆటపాటలతో అర్థమయ్యే విధంగా వివరించారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వ్యవసాయ రుణాలు, స్వయం ఉపాధి రుణాలు, ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ గోల్డ్ లోన్స్, మహిళా సంఘాల రుణాలు, వ్యాపారాలకు అందించే ఆర్థిక సహాయంపై వివరించారు. రుణాలు తీసుకుని సమయానికి తిరిగి చెల్లిస్తే భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారుగ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అభివృద్ధికి బ్యాంకుల పాత్ర కీలకమని, ప్రజలు మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా బ్యాంకులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాధాబాయి శ్యామ్ రావు, బ్యాంక్ మేనేజర్ సురేందర్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ శ్రావణ్, ఉప సర్పంచ్ నరసయ్య, వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు, మహిళా సంఘాల సభ్యులు, బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి



**రామారెడ్డి జనవరి 3 (ప్రజాజ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్ ఉప సర్పంచ్ నవీన్ వారి పాలకవర్గం ఆధ్వర్యంలో సంఘసంస్కర్త దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ మాట్లాడుతూ పూలే యొక్క సేవలు త్యాగాలు వెలకట్టలేని అని నేటి తరానికి సమాజం లో యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

# పాత నేరస్తుల తనిఖీ

## అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి

**రామారెడ్డి జనవరి 03 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను శనివారం జిల్లా అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి సంప్రదించడం జరిగింది. తదుపరి మండల పరిధిలోని పాత నేరస్తుల గురించి తనిఖీ చేయడం జరిగింది. ఇకనుండి ఎవరైనా నేరాలకు పాల్పడితే శిక్షలు తప్పవని ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా సజావుగా నడుచుకోవాలని వారికి సూచించడం జరిగింది.



# అంధుల జీవితాల్లో వెలుగు రేఖ లూయిస్ బ్రేయిలి

## జనవరి 4న లూయిస్ బ్రేయిలి 217వ జయంతి

ఎం. అడివయ్య

**రామారెడ్డి జనవరి 03 (ప్రజా జ్యోతి)**

అంధుల అక్షర ప్రధాత, అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన నవయుగ వైతాళీకుడు లూయిస్ బ్రెయిలి. ప్రపంచంలో దృష్టిలోపంతో జీవితాన్ని గడుపుతున్న అంధులకు జ్ఞానకావటలు ప్రసాదించిన లూయిస్ బ్రేయిలి జయంతి జనవరి 4ని బ్రేయిలి దినోత్సవం జరుపుకుంటున్నాము. బ్రేయిలి లిపిని ఆవిష్కరణ చేసి, అంధుల జీవితాల్లో వెలుగురేఖలు నింపిన మహనీయుడు. బ్రేయిలి లిపిని కనిపెట్టకముందు ప్రపంచంలో అంధులు చదువుకోవడానికి, రాయడానికి ఎలాంటి లిపి అందుబాటులో లేదు.అంధులు చదువుకోవడానికి, రాయడానికి ఉపయోగించే భాషనే బ్రేయిలి లిపి. పుట్టుకతో కానీ ఇతర కారణాలతో కంటిచూపు కోల్పోయిన తన లాంటి ప్రజలు చదువులకు దురమవ్వకూడదని లక్ష్యంతో బ్రెయిలి లిపిని రూపొందించారు.ఫ్రాన్స్ లోని క్రూవే గ్రామంలో మేనిక్ బ్రేయిలి, సైమన్ రేనే బ్రేయిలి దంపతులకు 1809 జనవరి 4న లూయిస్ బ్రేయిలి జన్మించారు.

చిన్నతనంలోనే కుటుంబ ఆర్థిక పరిస్థితి వలన తన తండ్రితో పాటు గుర్రపు జీనులు తయారు చేసే పనిలో నిమగ్నం అయ్యారు.పని చేస్తున్న సమయంలో కత్తి అయన కన్నుకు గుచ్చుకుంది.

చిన్నతనంలో జరిగిన ప్రమాదం వలన రెండు కండ్లను కోల్పోయి 4 ఏండ్ల వయస్సులోనే అంధునిగా మారినారు.పారీస్ లో 1784లో వాలంటైన్ హూ ప్రారంభించిన అంధుల పాఠశాలలో చేరినారు.

కంటి చూపు కోల్పోయినప్పటికి అయన అసాధారణ ప్రతిభ సామర్థ్యలు కల్గిన వ్యక్తిగా రాణించి అప్పటికే అమలులో ఉన్న లైన్ టైపు పద్ధతిలో చదువుకుని 17 ఏండ్ల వయస్సులో అదే పాఠశాలలో ప్రొఫెసర్ గా నియమించబడడం అయనలోని ప్రతిభ నిదర్శనం.చీకట్ లో కూడా చదవడంలో ఉపయోగపడే 12 చుక్కలతో ఉన్న సైనిక్ కోడ్ ఆధారంగా సంకేత లిపిని కనుగొని, 12 చుక్కలుగా ఉన్న లిపిని 6 చుక్కలకు తగ్గించి, వాటితో అవసరమైన అక్షరాలను, పదాలను, అంకెలను, సంగీత చిహ్నాలను తయారు చేశారు. అంధులు చదువుకోవడానికి స్పర్శ తప్ప మరో మార్గం లేదని గ్రహించి ఎత్తుగా ఉబ్బి ఉండే విధంగా అక్షరాలు ఉన్న పుస్తకాలు కావాలని భావించి, పుస్తకాలు ప్రింటింగ్ చేయడానికి అప్పటికి అమల్లో ఉన్న విషయాలను అధ్యయనం చేశారు.సమాజంలో అంధులు చదువుకోవడానికి అవసరమైన లిపి ని కనిపెట్టేందుకు కోసం కృషి చేసింది కూడా అంధులే. 20 ఏండ్ల వయస్సు ఉన్న బ్రేయిలి తనకు తను కొత్తగా కనుగొన్న నూతన పద్ధతీపై 5 సంవత్సరాల పాటు పరిశోదనలు చేశారు. 6 చుక్కలను వివిధ రకాలుగా ఉపయోగించి మొత్తం అక్షరాలను రూపొందించారు.ప్రపంచ జనాభాలో మూడింట రెండు వంతుల మంది దృష్టిలోపంతో బాధపడుతున్నారు.వీరిలో 1 బిలియన్ మందికి శాస్త్ర చికిత్స అవసరం ఉంది. వక్రీభవన లోపం కారణంగా అందత్వలోపం ఉన్న వారితో 36 శాతం మందికి కళ్లద్దాలు అందుబాటులోకి వచ్చాయి. శుక్లం కారణంగా అందత్వం ఏర్పడిన 17 శాతం మందికి వైద్యం అందుబాటులో లేదు. నివారించగల అందత్వం మరియు దృష్టిలోపంతో సహ సమికృత, ప్రజల కేంద్రీకృత కంటి సంరక్షణపై 2020లో జరిగిన ప్రపంచ ఆరోగ్య సంస్థ 73వ ప్రపంచ ఆరోగ్య సభ అమోదించింది. 2023 నాటికి సమీకృత, ప్రజల కేంద్రీకృత కంటి సంరక్షణపై ప్రపంచ దేశాలన్నీ కలిసి పని చేయాలని నిర్ణయం చేసింది.ప్రపంచ ఆరోగ్య సంస్థ పశ్చిమ పసిఫిక్ ప్రాంతీయ కార్యాలయం ప్రపంచంలోని ప్రజలకు సంపూర్ణ కంటి ఆరోగ్యాన్ని బలోపేతం చేసేందుకు డబ్లు హెచ్ ఓ కృషి చేస్తుంది. 2030 నాటికి సమర్థవంతమైన కంటి శుక్లం శాస్త్ర చికిత్సలో కవరేజి 30 శాతానికి మరియు సమర్థవంతమనైనా వక్రీభవన లోపాల కవరేజిలో 40 శాతం పెరుగుదల సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది.చైనా, ఇండోనేషియా వంటి




దేశాలు అనేక దేశాలు వక్రీభవన లోపాల సేవల కోసం ఎస్ పి ఈ సి ఎస్ 2030 కార్యక్రమన్ని ప్రారంభం చేశారు.దేశంలో 550 మిలియన్స్ మందికి కంటి చూపు సమస్య ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసింది. దీని వలన ఏటా 37 బిలియన్ డాలర్స్ ఉత్పదాకతలో నష్టం కలుగుతుంది.

దేశంలో తీవ్రమైన కంటి చూపు సమస్య ఉందని అర్థం అవుతుంది. మధుమేహం కారణంగా 21మిలియన్స్ మందికి దృష్టిలోపం ఉంటే వీరిలో 2.4 మిలియన్స్ మంది అంధులున్నారు. వక్రీభవన లోపల కారణంగా అందత్వం ఉన్న వారిలో 41 శాతం మంది కళ్లద్దాలు వాడడం లేదు. మహిళల్లో 67 శాతం మందికి దృష్టి లోపం ఉంటే 40 శాతం మందికి వైద్యం అందడం లేదు

ప్రతి సంవత్సరం 30,000 మంది దృష్టిలోపంతో బాధపడుతున్నారు.దేశంలో అందత్వాన్ని 1.4 శాతం నుండి 0.3 శాతనికి తగ్గించాలనే లక్ష్యంతో 1976 లో కేంద్ర ప్రభుత్వం అందత్వ నియంత్రణ కోసం నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ కంట్రోల్ ఆఫ్ బ్లైండ్ నెస్ కార్యక్రమాన్ని ప్రారంభించింది.అందత్వ నివారణ ప్రాబల్యాన్ని 0.25 శాతనికి తగ్గించే లక్ష్యం తో 2017 నుండి అన్ని రకాల దృష్టి లోపాలు కలిగిన వారి సంక్షేమనికి పనిచేయడానికి నేషనల్ పోగ్రామ్ ఫర్ కంట్రోల్ అఫ్ బ్లైండ్ నెస్ మరియు విజువల్ ఇంపైర్మెంట్ ప్రారంభం చేశారు.ప్రతి 10,000 మందికి ఒక్క కళ్లద్దాల షాప్ అవసరం ఉంటే ప్రస్తుతం 70,000 మందికి ఒక్క షాప్ మాత్రమే అందుబాటులో ఉంది.దేశంలో 18 ఏండ్ల లోపు వయస్సు ఉన్న పిల్లలలో 41 శాతం మందికి ఉద్యోగుల్లో 42 శాతం, డ్రైవర్స్ లో 42 శాతం,వృద్ధులలో 45 శాతంమందికి దృష్టిలో లోపాన్ని సరిచేయడానికి వైద్యం అవసరం ఉందని అంచనా.లూయిస్ బ్రేయిలి అంధుల కోసం నిరంతరం చేసిన శ్రమ వలన 1852 జనవరి 6న మరణించారు.ఫ్రాన్స్ దేశం బ్రేయిలి లిపికి అధికారిక గుర్తింపునిచ్చి తమ దేశ ముద్దుబిడ్డగా కొనియాడింది. 2009 సంవత్సరంలో ప్రపంచ దేశాలు బ్రెయిలి చేసిన సేవలను కొనియాడినవి. బెల్జియం, ఇటలీ దేశాలు బ్రేయిలి బొమ్మతో 2 యూరోల నాణాన్ని విడుదల చేశాయి.అమెరికా ఒక డాలర్ నాణాన్ని విడుదల చేయడం జరిగింది.భారతదేశ ప్రభుత్వం కూడా 2 రూపాయల నాణాన్ని బ్రేయిలి బొమ్మతో విడుదల చేసింది.అంధులకు కోసం లిపిని కనిపెట్టి వారి జీవితాల్లో వెలుగులు నింపిన లూయిస్ బ్రేయిలి సేవలను ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.

ప్రభుత్వం చేయాల్సిన కృషి..!

అంధత్వానికి కారణమవుతున్న కంటిశుక్లం, వక్రీభవన లోపం,గ్లాకోమా వంటి వాటితో బాధపడుతున్న వారిని గుర్తించి వైద్యం చేయాలి.కంటి సంరక్షణ కోసం నాణ్యమైన వైద్య సేవలు అందించాలి. జిల్లా కేంద్రాల్లో నాణ్యత కలిగిన సమగ్ర నేత్ర సంరక్షణను అందించడానికి మానవ వనరులు మరియు మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి.కంటి సంరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను చైతన్యం చేయాలి. బ్రేయిలి లిపిని విస్తృతం చేసి, ప్రభుత్వ సమాచారం బ్రేయిలి లిపిలో అందుబాటులోకి తేవాలి.

# వైద్య శిబిరం నిర్వహణ

## డాక్టర్ సురేష్




రామారెడ్డి జనవరి 03 (ప్రజా జ్యోతి)

అడ్డూర్ ఎల్లారెడ్డి గ్రామంలో, రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రం, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు, గర్భిణీ స్త్రీలు, పిల్లలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూగనిరోధకత మరియు జాగ్రత్తల ప్రాముఖ్యత పై శ్రద్ధ తీసుకోవాలి.గర్భిణీ స్త్రీల నమోదు 100% ఉండాలి, లింగ నిర్ధారణ పరీక్షలు చేయకూడదు ఎందుకంటే ఇది చట్టబద్ధంగా నిషేధించబడింది.బేటీ బచావో, బేటీ పఢావో కార్యక్రమంలో భాగంగా, లింగ నిష్పత్తి, పరిణామాలు మరియు ఆడపిల్లల ప్రాముఖ్యతను వివరించారు.గర్భిణీ స్త్రీలు, గర్భిణీ స్త్రీలు మరియు చిన్న పిల్లలకు పోషకమైన ఆహారం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

## పాలకవర్గం అధికారులకు ఘన సన్మానం



**రామారెడ్డి జనవరి 03 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి గ్రామ పాలకవర్గం సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పాలకవర్గం సభ్యులు ఈ వేడుకల్లో మండల అధికారులకు సన్మానం నిర్వహించారు.పాలకవర్గం సభ్యులు మాట్లాడుతూ, మండల అధికారులు ప్రజాసేవలకు గ్రామ పాలక వర్గం తరపున ఘన సన్మానం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తహసీల్దార్ ఉమలత ఎస్ఐ రాజశేఖర్, ఎంపీడీఓ నాగేశ్వర్ గుప్త, లకు శాలువాలతో, ఘనం గా సన్మానించారు. అధికారులు స్పందిస్తూ, ప్రజల కు సంబంధించి ప్రతి విషయంలో సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. తహసీల్దార్ ఉమలత మాట్లాడుతూ, గ్రామీణ సంక్షేమంలో స్థానిక ప్రజాప్రతినిధుల ప్రాముఖ్యత ముఖ్యమని అన్నారు.ఎస్ఐ రాజశేఖర్ పోలీసు సేవల్లో ప్రజల లు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు.ఈ సన్మానం మండలంలో పాలకు లు-అధికారుల మధ్య వారధిగా అభివృద్ధి మరింత సులభం కోసం కలిసి అభివృద్ధి దృశ్య పని చేయాలని అన్నారు.




# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**రామారెడ్డి జనవరి 03 (ప్రజా జ్యోతి)**

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన మద్దికుంట గ్రామ సర్పంచ్ తాండ్ర మనిషా రామస్వామి.తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ తాండ్ర మనిష రామస్వామి ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్నటు వంటి మహిళా ఉపాధ్యాయలను గ్రామంలోని అంగన్వాడీ టీచర్లను ఘనంగా సత్కరించడం జరిగింది. సావిత్రిబాయి పూలే స్త్రీ విద్య కోసం చేసినటువంటి కృషిని కొనియాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వార్డు సభ్యుల పి.ఆర్టి.యు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాలకిషన్,కృష్ణమోహన్, లక్ష్మణ్ ,తాండ్ర రామస్వామి,రాములు, వడ్ల కిష్టయ్య,గ్రామ కార్యదర్శి,డ్వాక్రా సంఘ మహిళ అధ్యక్షురాలు భూలక్ష్మి, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



# వీబీజీ రాంజీ మిషన్‌ను తక్షణమే రద్దు చేయాలి

## రైతు కూలీ సంఘాల డిమాండ్

**నిజామాబాద్ రూరల్: జనవరి, 3 (ప్రజా జ్యోతి)**
కేంద్ర ప్రభుత్వం వెంటనే వీబీజీ రాంజీ మిషన్‌ను రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని రైతు, కూలీ సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు జనవరి 5, 2026న నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి రౌండ్‌టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా అధ్యక్షుడు ఎస్. సురేష్, ప్రధాన కార్యదర్శి బి. బాబన్న, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) జిల్లా అధ్యక్షుడు జి. కిషన్, ప్రధాన కార్యదర్శి ఇ. రమేష్‌లు సంయుక్త ప్రకటనలో పిలుపునిచ్చారు.
ఎంజీఎన్ఆర్ఈజీఎస్ చట్టానికి పేరు మార్చి 'వీబీజీ రాంజీ మిషన్'గా ప్రవేశపెట్టడం ద్వారా చట్ట ఉద్దేశాన్ని నిర్వీర్యం చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని వారు ఆరోపించారు. ఈ మార్పుతో రైతులు, వ్యవసాయ కూలీల జీవన భద్రత మరింత ప్రశ్నార్థకంగా మారుతుందని, కార్మికులకు ఉపాధి కల్పించే బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పించుకునే ప్రమాదం ఉందన్నారు. అలాగే ఈ మిషన్ అమలులోకి వస్తే ఫీల్డ్ అసిస్టెంట్ల ఉద్యోగ భద్రతకూ ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు.
ఈ నేపథ్యంలో రైతు, కూలీలందరూ ఐక్యంగా ఉద్యమించి పాత చట్టాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. జనవరి 5, 2026న ఉదయం 11 గంటలకు నిజామాబాద్ ప్రెస్ క్లబ్‌లో జరిగే రౌండ్‌టేబుల్ సమావేశంలో ఏఐయుకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వి. ప్రభాకర్, ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రామకృష్ణ పాల్గొననున్నట్లు వెల్లడించారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**నిజామాబాద్ రూరల్: జనవరి, 3 (ప్రజా జ్యోతి)**
సమాజ సంస్కరణ, నిమ్న జాతుల అభ్యున్నతి కోసం అహర్నిశలు పోరాడిన మహాత్మా జ్యోతిరావు పూలే గారి సతీమణి, మహిళా విద్యకు మార్గదర్శకురాలైన సావిత్రిబాయి పూలే జయంతిని మాల మహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని హనుమాన్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్ కుమార్ మాట్లాడుతూ, విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందనే సిద్ధాంతాన్ని నమ్మిన పూలే దంపతులు 1848 జనవరి 1న దేశంలోనే మొట్టమొదటి బాలికల పాఠశాలను పూణేలో స్థాపించారని తెలిపారు. సమాజంలో స్త్రీ స్వేచ్ఛ, సమానత్వం కోసం వారు చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు.
కుల, మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన మహానుభావులు పూలే దంపతులని విజయ్ కుమార్ పేర్కొన్నారు. వితంతు వివాహాలను ప్రోత్సహించిన దార్శనికుడు జ్యోతిబా పూలే గారని, 'మహాత్మా' అనే బిరుదు కూడా తొలిసారిగా ఆయనకే లభించిందని గుర్తు చేశారు.
ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి సక్కి ప్రభంజన్, అధికార ప్రతినిధి ములవాసి రమేష్ రావణ్, జిల్లా ఉపాధ్యక్షుడు బేగరి శోభన్, జిల్లా యువజన అధ్యక్షుడు మగ్గడి దేవరాజ్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**నిజామాబాద్ రూరల్: జనవరి, 3 (ప్రజా జ్యోతి)**
తెలంగాణవిశ్వవిద్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ ఉమెన్స్ సెల్ డైరెక్టర్ భ్రమరాంబిక గారి ఆధ్వర్యంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మినీ సెమినార్ హాల్లో శుక్రవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య కనకయ్య మాట్లాడుతూ, మహిళా విద్యకు పునాది వేసిన తొలి ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే దేశ చరిత్రలో చిరస్మరణీయులని తెలిపారు. సామాజిక అవరోధాలను ఎదుర్కొంటూ మహిళల అభివృద్ధి, సమాన హక్కుల కోసం ఆమె చేసిన సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. ప్రొఫెసర్ విద్యావర్ధిని మాట్లాడుతూ, ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా ధైర్యంగా ముందుకు సాగిన సావిత్రిబాయి పూలే జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిచ్చేదని అన్నారు. విద్యార్థులు, మహిళలు ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి. హెచ్. ఆరతి, లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసన్న రాణి, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మణ చక్రవర్తి, అడ్మిషన్స్ డైరెక్టర్ వాసం చంద్రశేఖర్, ఆచార్యులు రాంబాబు, ఉర్దూ విభాగానికి చెందిన మొహమ్మద్ అబ్దుల్ ఖవి, మూసా కురేసి, ఆంగ్ల విభాగం నుంచి రమణాచారి, సమత, హిందీ విభాగం నుంచి మహమ్మద్ జమీల్ హైమద్, నీలిమ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం

## ఘనంగా సన్మాన కార్యక్రమం

**నిజామాబాద్ రూరల్ జనవరి, 3 (ప్రజా జ్యోతి)**
సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ప్రకటించిన సందర్భంగా సిరికొండ మండలంలోని రావుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా విద్యాభివృద్ధికి నిరంతరం సేవలందిస్తున్న మహిళా ఉపాధ్యాయులను గౌరవిస్తూ ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ సన్మాన కార్యక్రమానికి తెలంగాణ ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ శ్రీ రిక్క లింబాద్రి, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ పార్శి అశోక్, తెలంగాణ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ యాదగిరి రావు, సిరికొండ మండల విద్యాధికారి శ్రీ పి. రాములు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, మహిళా విద్యకు పునాది వేసిన తొలి ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే దేశ చరిత్రలో చిరస్మరణీయులని పేర్కొన్నారు. సమాజంలో ఎన్నో అవరోధాలను ఎదుర్కొంటూ మహిళల చదువు, సమాన హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరాలకు మార్గదర్శకమని తెలిపారు. మహిళా ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలు అమూల్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన ఉపాధ్యాయ బృందం పాల్గొని మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన వారందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.



# వ్యసనాలకు బానిసలు కావద్దు

## డాక్టర్ భూమ్ రెడ్డి.

**కమ్మరపల్లి జనవరి 3,ప్రజా జ్యోతి.**
ఆరోగ్యం కాపాడుకోవడం ద్వారే అన్ని లక్ష్యాలు సాధించవచ్చని చెడు వ్యసనాలకు దూరంగా వుండాలని ప్రముఖ వైద్యులు భూమ్ రెడ్డి అన్నారు. మండలం లోని హాస కొత్తూరు పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్యం ఎలా కాపాడుకోవాలో అవగాహనా కల్పించారు. నిత్యం వ్యాయామం చేయడం ద్వారా మానసిక శారీరక వ్యక్తిగత ఆరోగ్యం మెరుగు పడుతుందని, ఏరోబిక్ వ్యాయామం చేయడం ద్వారా శరీరం లో ఎండార్ఫిన్ అనే హార్మోన్ ఉత్పత్తి అవుతుందని దానివల్ల మెదడు మరింత ఉత్తేజం పొందుతుందని అన్నారు. ప్రతిరోజూ తప్పనిసరిగా ఆకు కూరలు కూరగాయలు విటమిన్ లున్న ఆహారం తీసుకోవాలని ప్రతిరోజూ 30 శాతం ప్రోటీన్ అవసరమని పండ్లు మొలకెత్తిన విత్తనాలు తీసుకోవడం ద్వారా మలబద్ధకం సమస్య లేకుండ ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. మార్కెట్ లో సులభంగా లభించే ఫ్రై ఫుడ్ లు తీసుకోవద్దని, సెల్‌ఫోన్ లకు దూరంగా ఉండాలని పర్సనాలిటీని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. రాగి జావా జొన్న లకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు అరుణ శ్రీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేవతి గంగాధర్, మాజీ సర్పంచ్ ఏనుగు రాజేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు




# బాధిత కుటుంబసభ్యులకు రెండు లక్షల ఎల్‌ఓసి అందజేసిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

**మోర్తాడ్ జనవరి3(ప్రజా జ్యోతి)**
మోర్తాడ్ మండలం ధర్మోరా గ్రామానికి చెందిన గజ్జెల గౌరీ హృద్రోగ సంబంధిత సమస్యతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో ఓపెన్ హార్ట్ సర్జరీ కోరకు చేరగా స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగ చికిత్స నిమిత్తం 2,00,000 రూపాయల ఎల్‌ఓసి మంజూరు చేయించి శనివారం హైదరాబాద్ లోని నివాసంలో బాధితుని కుటుంబ సభ్యులకుప్రశాంత్ రెడ్డి ఎల్‌ఓసి కాపీ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా బీద వారిమైనా మాకు చికిత్స కొరకు ఎల్ ఓ సి మంజూరు ఇప్పించిన ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతిని జరుపుకున్న మండల నాయకులు

**ఇందల్వాయి, జనవరి 03,( ప్రజా జ్యోతి న్యూస్ ):**
భారతదేశపు తొలి మహిళా గురువు సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ వద్ద బీసీ సంక్షేమ సంఘ మండల అధ్యక్షుడు పులి సాగర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ అభ్యుదయానికి విద్యనాందిగా దృఢంగా నమ్మిన వ్యక్తి అని అన్నారు. సమాజపు కట్టుబాట్లను ధైర్యంగా ఎదుర్కొంటూ 1848 లోనే పూణేలో తొలి బాలికల పాఠశాలను స్థాపించి భారతదేశపు తొలి మహిళా గురువు గొప్ప సంఘ సంస్కర్తగా ఎందరికో చదువు నేర్పిన చదువుల తల్లిగా వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందల్వాయి సర్పంచ్ గంగారాం, ఎల్లారెడ్డిపల్లి ఉపసర్పంచ్ అశోక్, వార్డు సభ్యులు రమేష్, మచ్చేందర్, మొచ్చే గోపాల్, నగేష్,



యుగేందర్,రాజేష్, దత్తు,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల ఎల్ ఓ సి అందజేత



**కమ్మర్ పల్లి జనవరి 3,ప్రజా జ్యోతి.**
కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామానికి చెందిన కండ్లి పోసాని గంగారాం కాలికి సంబంధించిన ఆపరేషన్ కొరకు హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చేరారు. వైద్య సహాయం కొరకు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ని సంప్రదించగా ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రెండు లక్షల ఎల్ ఓ సి ని అందించడం జరిగింది. ఆపద సమయంలో ఆదుకున్న ముత్యాల సునీల్ కుమార్ కి,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## కొండాపూర్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఘనంగా నిర్వహణ

**నిజామాబాద్ రూరల్: జనవరి, 3 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండలంలోని కొండాపూర్ గ్రామంలో శనివారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ మానస శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన కారణంగా గతంలో తాత్కాలికంగా నిలిపివేసిన ఈ కార్యక్రమాన్ని, ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలగకుండా ఆపివేసి మళ్లీ శనివారం ప్రారంభించి అర్హులైన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మానస శ్రీధర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఇందిరమ్మ చీరల పథకం మహిళలకు గౌరవం, ఆత్మవిశ్వాసం కలిగించే కార్యక్రమమని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
అలాగే గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి గ్రామ పంచాయతీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు చివరి లబ్ధిదారునికి చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజేశ్వర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల బుచ్చన్న, కిషోర్ గౌడ్, వార్డు సభ్యులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. లబ్ధిదారులు ప్రభుత్వానికి, గ్రామ పంచాయతీకి కృతజ్ఞతలు తెలిపారు.



## సర్పంచ్ భారతి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం ఏర్పాటు



**ఇందల్వాయి, జనవరి 03,( ప్రజా జ్యోతి న్యూస్ ):**
మండల కేంద్రంలోని నల్లవెల్లి స్టేషన్ తాండ లో సర్పంచ్ శ్రీమతి భారతి, జగత్ సింగ్ పవర్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని పలు సమస్యలు నెలకొన్న దృశ్య అధికారులకు పలు సూచనలు చేస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని కోరారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి చర్చించి పలు తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు,కార్యదర్శి,కారోబార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆనాడే మహిళలు చదువుకోవాలని చెప్పినా సావిత్రిబాయి పూలే

**ధర్పల్లి :జనవరి/ 3 ( ప్రజా జ్యోతి)**
నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రి బాయి పూలే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన ప్రిన్సిపాల్.... శ్రీనాథ్ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు స్త్రీల అభ్యున్నతి కొరకు స్త్రీలకు విద్యను ప్రోత్సాహించిన మొట్ట మొదటి మహిలా ఉపాధ్యాయురాలిగా అవతరించిన సంగ సంస్కర్త సావిత్రీబాయి పూలే జన్మదినం జనవరి మూడు న అంతర్జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారని మహిళలకు చదువు తప్పనిసరి అని మహిళలు ఈరోజుల్లో అన్నిరంగాలలో రాణించడానికి తోడ్పడిందనీ ఆమే ఒక ఆదర్శమూర్తి అని కొనియాడుతు ఆమెకు ఘనంగా నివాలులు అర్పించారు. ఈసందర్భంగా బీసీ లెక్చరర్ల సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మామిడి విట్టల్ మాట్లాడుతు అనగారిన వర్గాల ఆశాదీపం జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రీబాయి పూలే సమాజంలో మహిళలు విద్యావంతులు కావాలనీ కృతనిశ్చయంతో ఎన్నో అవమానాలు భరించి మహిళ అభ్యుదయానికి కృషిచేసిన మొట్ట మొదటి మహిలా



ఉపాధ్యయురాలు మన సవిత్రీబాయి పూలే సమస్త భారతావణి గర్వించే గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడుతూ నివాలులు అర్పించారు.. ఈకార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్దులు పాల్గొన్నారు

## సావిత్రిబాయి పూలే 195 వ జయంతి

**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి జనవరి 3**
నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో గ్రామపంచాయతీ లింగాపూర్ చౌత్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 195 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ లావణ్య మేడం ని గ్రామంలోని ప్రీ ప్రైమరీ స్కూల్ టీచర్ దుర్గి లక్ష్మీ ని స్రవంతి చిట్యాల ని ఆకుల రజిత ని పల్లికొండ యమునా ని సన్మానించారు . గ్రామ సర్పంచ్ సరస్వతి రాపాల గారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆశయాలను, కృషిని త్యాగాలను కొనియాడారు. సావిత్రి ఆశయాల కొనసాగింపు కోసం గ్రామంలోని మహిళలు యువకులు అన్ని వర్గాల ప్రజలు త్యాగంతో కూడిన పనులు చేయాలని ఆదర్శ గ్రామ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునివ్వడం జరిగింది ఉప సర్పంచ్ కనక మురళి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే ఆదర్శ దాంపత్యం సమాజానికి సదా ఆచరణీయమని తెలిపారు .అలాగే పూలే దంపతుల ను ఆదర్శంగా తీసుకొని లింగాపూర్ గ్రామ ప్రజలమైన మనమందరం ఆదర్శ గ్రామ నిర్మాణం కోసం కృషి చేద్దామని గ్రామ ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాపాల సరస్వతి ఉపసర్పంచ్ కనకం మురళి వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి రాకేష్, వీడీసీ నాయకులు, యువకులు ,ఆదర్శ మహిళామణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.



## కస్తూర్బాగాంధీ పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి.

**రెంజల్, జనవరి 03,( ప్రజా జ్యోతి న్యూస్ ):**

భారతదేశపు తొలి మహిళా గురువు సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని రెంజల్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో ప్రిన్సిపల్ శ్యామల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్యామల సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ మహిళ అభ్యుదయానికి విద్యనాందిగా దృఢంగా నమ్మిన వ్యక్తి అని అన్నారు. సమాజపు కట్టుబాట్లను ధైర్యంగా ఎదుర్కొంటూ 1848 లోనే పూణేలో తొలి బాలికల పాఠశాలను స్థాపించి భారతదేశపు తొలి మహిళా గురువు గొప్ప సంఘ సంస్కర్తగా ఎందరికో చదువు నేర్పిన చదువుల తల్లిగా వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం శిల్ప, స్రవంతి, సుజాత, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితాలో ఉన్న లోపాలను సరిదిద్దాలి.

**భాజపా పట్టణ అధ్యక్షుడు పసులోటి గోపి కిషన్.**

**బోధన్ జనవరి 03 (ప్రజాజ్యోతి)**

ఓటరు జాబితాలో ఉన్న లోపాలను సరిదిద్దాలని కోరుతూ శనివారం భాజపా బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా భాజపా పట్టణ అధ్యక్షులు పసులోటి గోపి కిషన్ మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలో అధికారిక ఇంటి నంబర్ లేని, అస్సలు ఇంటి నెంబర్ లేని సుమారు 70 ఓట్లు నమోదై ఉండటం గమనించామని తెలిపారు. అలాగే కొత్తగా 18 సంవత్సరాలు నిండిన అర్హులైన యువతకు ఓటు హక్కు కల్పించాలని కోరారు. ఒక వార్డు నుంచి మరొక వార్డుకు తప్పుగా నమోదైన నిజమైన ఓటర్లను వారి సంబంధిత వార్డులకు వెంటనే బదిలీ చేయాలని, అదే విధంగా దొంగ ఓట్లను గుర్తించి వెంటనే తొలగించాలని సబ్ కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ అంశాలపై సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు భాజపా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా మాజీ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, మాజీ కౌన్సిలర్లు మాసిని వినోద్ కుమార్, సుధాకర్ చారి, మిద్దెల రామరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శులు రాజులదేవి పవన్ కుమార్, మీర్జాపురం అరవింద్, ఉపాధ్యక్షులు జోర్రిగల రవీందర్, గాదె సందీప్, కందికట్ల వాసు, పెరిక వెంకటేష్, గుంత గంగాధర్, కస్ప లింగం, రాజు, బొడ్డు సురేష్, చరణ్ చింటూ తదితరులు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలేను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి.

### ప్రిన్సిపల్ మాధవరెడ్డి.



**రెంజల్, జనవరి 03,( ప్రజా జ్యోతి న్యూస్ ):**

భారతదేశపు తొలి మహిళా గురువు సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని రెంజల్ మండల కేంద్రంలోని దూపల్లి గ్రామంలో గల పాఠశాలలో ప్రిన్సిపల్ మాధవ రెడ్డి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాధవ రెడ్డి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహిళ అభ్యుదయానికి విద్యనాందిగా దృఢంగా నమ్మిన వ్యక్తి అని అన్నారు. సమాజపు కట్టుబాట్లను ధైర్యంగా ఎదుర్కొంటూ 1848 లోనే పూణేలో తొలి బాలికల పాఠశాలను స్థాపించి భారతదేశపు తొలి మహిళా గురువు గొప్ప సంఘ సంస్కర్తగా ఎందరికో చదువు నేర్పిన చదువుల తల్లిగా వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టీ యూ మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్ , ఉపాధ్యాయ బృందం ప్రభాకర్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీలో తాడిబిలోలి విద్యార్థి.

**రెంజల్, జనవరి 03(ప్రజాజ్యోతి ):**

అండర్ 19 విభాగంలో కర్ణాటక రాష్ట్రంలోని మంగుళూరులో జరిగిన జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలో తాడి బిలోలి గ్రామంలో గల జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన అక్షయ జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలో పాల్గొన్నందుకు సర్పంచ్ తెలంగాణ శంకర్ అక్షయను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గల విద్యార్థిని విద్యార్థులు ఇంకా ఎక్కువ సంఖ్యలో జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి పోటీలలో ఆడాలని దానికి తన వంతుగా సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రేఖ,ఉప సర్పంచ్, పాల్గొన్నారు.



## గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకం.

### సర్పంచ్ ఎర్రోళ్ల కమలాకర్.

**బోధన్ జనవరి 03 (ప్రజాజ్యోతి):**

నూతనంగా ప్రజలచే ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, పాలకవర్గం ప్రజల వద్దకే పాలన అనే నినాదంతో ప్రజా సమస్యల పరిష్కార దిశగా ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లా నవీపేట మండలంలోని రాంపూర్, ఎల్కే ఫారం గ్రామాల సర్పంచ్ ఎర్రోళ్ల కమలాకర్, ఉపసర్పంచ్ సురేష్ గ్రామంలోని ఆయా వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం తదితర మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను ప్రజలు తమ దృష్టికి తీసుకురాగా, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని పాలకవర్గం హామీ ఇచ్చింది. గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, ప్రతి సమస్యను ప్రాధాన్యతతో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ ఎర్రోళ్ల కమలాకర్ ఈ సందర్భంగా తెలిపారు.



## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో విద్యార్థులకు అవగాహన

**బోధన్ జనవరి 03 (ప్రజాజ్యోతి)**




జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శనివారం బోధన్ పట్టణంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ విద్యార్థులకు రహదారి నియమ నిబంధనలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. విద్యార్థులు చిన్న వయసు నుంచే రోడ్డు భద్రతా నియమాలను తెలుసుకుని వాటిని కుటుంబ సభ్యులకు కూడా తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

